క్లుప్తంగా

'వైఎస్సార్ కంటి వెలుగు' కళ్లజోళ్ల పంపిణీ



అమరావతి: శ్రీరామకృష్ణ హిందూ హైస్కూల్‌లో విద్యార్థులకు వైఎస్సార్ కంటి వెలుగు కళ్ళజోళ్ళను మంగళవారం ఎంపీపీ మేకల హనుమంతరావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేకల హనుమంతరావు మాట్లాడుతూ విద్యార్థుల, ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. కార్యక్రమంలో మండల విస్తరణాధికారి కె.గంగాధర్, హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు మాజేటి రాము, వైద్య సిబ్బంది సుబ్బారావు పాల్గొన్నారు.

● స్థానిక శాఖా గ్రంథాలయంలో మంగళవారం నిర్వహిస్తున్న గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. ముఖ్యఅతిథిగా ఎంపీపీ మేకల హనుమంతరావు పాల్గొన్నారు. పుస్తక పఠనం వల్ల ఉపయోగాలను విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి ఎం.వెంకాయమ్మ పాల్గొన్నారు.

స్వాములకు అన్నదానం ప్రారంభం

అచ్చంపేట: స్థానిక హరిహర క్షేత్రంలోని గంగా భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయ ప్రాంగణంలో మంగళవారం ప్రారంభమైన అయ్యప్పస్వాముల 41 రోజుల అన్నదాన పూజా కార్యక్రమాలలో ఎమ్మెల్యే నంబూరు శంకరరావు పాల్గొన్నారు. ఎమ్మెల్యే స్వయంగా అయ్యప్ప స్వాములు, భవానీలు, శివ దీక్షాపరులకు చద్ది వడ్డించారు. కార్యక్రమ నిర్వాహకులు అచ్చమ్మ పేరంటాళమ్మతల్లి అన్నదాన సేవ సంఘం సభ్యులు పూర్ణకుంభంతో ఎమ్మెల్యే శంకరరావుకు స్వాగతం పలికారు. ఆయనతోపాటు వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం వైద్యశాలలో చికిత్స పొంది క్షేమంగా ఇంటికి తిరిగివచ్చిన వైఎస్సార్ సీపీ నాయకులు నల్లమేకల నాగేశ్వరరావు, సందెపోగు ప్రదీప్‌లను ఎమ్మెల్యే పరామర్శించారు. చిగురుపాడులో వివిధ కారణాలతో మృతిచెందిన వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించారు.

స్వాములకు అన్న సంతర్పణ ప్రారంభం

సత్తెనపల్లి: అన్నం పరబ్రహ్మ స్వరూపమని దీక్షధారణ స్వాములకు అన్నసంతర్పణ శ్రీవారి సేవా సమాజం ఆధ్వర్యంలో ప్రారంభిస్తున్నట్లు శ్రీవారి సేవా సమాజం బాధ్యుడు చల్లా రత్తయ్య చెప్పారు. పట్టణంలోని రైల్వే స్టేషన్ రోడ్‌లోని అలివేలు మంగ పద్మావతి సమేత వేకటేశ్వర స్వామి దేవాలయంలో దీక్ష ధారణ స్వాములకు మంగళవారం రాత్రి అన్నసంతర్పణను ఆయన ప్రారంభించి మాట్లాడారు.

నార్నెపాడులో రీసర్వేపై గ్రామసభ

నార్నెపాడు(ముప్పాళ్ళ): నార్నెపాడు గ్రామంలో వైఎస్సార్ శాశ్వత భూహక్కు–భూరక్ష పథకంలో భాగంగా జరిగే రీసర్వేపై మంగళవారం గ్రామసభ జరిగింది. గ్రామసభలో తహసీల్దార్ ఎమ్.భవానిశంకర్ పాల్గొని రీసర్వే వలన కలిగే ప్రయోజనాలను వివరించారు. రైతులు సహకరించాలని కోరారు. అనంతరం కర్షకుల సందేహాలను నివృత్తి చేశారు. కార్యక్రమంలో డెప్యూటీ తహసీల్దార్ సీహెచ్‌లక్ష్మీప్రసాదు, ఆర్.ఐ పవన్, గ్రామసర్వేయర్ సాయిరామ్ తదితరులు పాల్గొన్నారు.

డిస్క్‌త్రోలో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

నాగవరం(క్రోసూరు): గత నెలలో గుంటూరు బీఆర్ స్టేడియంలో జరిగిన ఉమ్మడి జిల్లా అథ్లెటిక్స్ డిస్క్‌త్రో పోటీల్లో మండలంలోని నాగవరం గ్రామ జెడ్పీ పాఠశాల విద్యార్థి సయ్యద్ రణ్‌హుస్సేన్ ఉత్తమ ప్రతిభ చాటాడు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్‌ఎం ఎం.డానియల్ రణ్‌హుస్సేన్‌ను అభినందించారు. డానియేల్ మాట్లాడుతూ తమ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న రణ్‌హుస్సేన్ అండర్ 14 విభాగంలో జిల్లా స్థాయి పోటీల్లో ద్వితీయస్థానం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు వెల్లడించారు. ఈనెల 19న నరసరావుపేట లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటాడని వివరించారు. పాఠశాల పీడీ కె.రామయ్య, ఉపాధ్యాయులు, గ్రామపెద్దలు విద్యార్థిని అభినందించారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

సత్తెనపల్లి: రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన ఘటన సత్తెనపల్లి మండలం ధూళిపాళ్ల సమీపంలో మంగళవారం జరిగింది. పట్టణంలోని 12వ వార్డుకు చెందిన వాసా శ్రీనివాస్ (19) సత్తెనపల్లి ఎస్‌బీజీ డిగ్రీ కళాశాలలో డిగ్రీ ప్రథమ సంవత్సరం చదువుతున్నాడు. రాజుపాలెం మండలం అంచులవారిపాలెం గ్రామంలో శుభ కార్యక్రమానికి వెళ్లి ద్విచక్ర వాహనంపై తిరిగి వస్తుండగా ధూళిపాళ్ల సమీపంలోని స్పిన్నింగ్ మిల్ వద్దకు రాగానే మాచర్ల నుంచి గుంటూరు వస్తున్న ఆర్టీసీ బస్సు ఢీ కొట్టింది. దీంతో శ్రీనివాస్ తలకు, కుడి కాలుకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. కుమారుడు మృతి చెందడంతో తండ్రి వెంకటపతి, తల్లి ప్రభావతి, కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. మృతదేహాన్ని సత్తెనపల్లి రూరల్ పోలీసులు ఏరియా వైద్యశాలకు పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.

అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట

- ఎమ్మెల్యే నంబూరు శంకరరావు
- గ్రామగ్రామాన 'వై ఏపీ నీడ్స్ జగన్'
- వైఎస్సార్ సీపీ శ్రేణుల్లో ఉత్సాహం



జూపూడి సచివాలయంలో జరిగిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

అమరావతి/క్రోసూరు/ముప్పాళ్ల/బెల్లంకొండ/నకరికల్లు/రాజుపాలెం/సత్తెనపల్లి/పెదకూరపాడు: అభివృద్ధి, సంక్షేమానికి జగనన్న ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు చెప్పారు. మంగళవారం జూపూడి గ్రామ సచివాలయంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు భవిరిశెట్టి హనుమంతరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ జూపూడి గ్రామంలోని ప్రజలకు సంక్షేమ పథకాల ద్వారా రూ.19.8 కోట్ల మేర ప్రయోజనం చేకూర్చినట్టు వివరించారు. రూ.రెండు కోట్లు అభివృద్ధి కార్యక్రమాలకు వెచ్చించినట్టు వెల్లడించారు. గత టీడీపీ ప్రభుత్వంలో ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. అనంతరం సచివాలయంలో ఏర్పాటు చేసిన పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షుడు మేకల హనుమంతరావు వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు భవిరిశెట్టి హనుమంతరావు, వైఎస్సార్ సీపీ మండల జేసీఎస్ కన్వీనర్ నాయుడు రాంబాబు, క్రోసూరు మార్కెట్ యార్డు ఛైర్మన్ ఈదా సాంబిరెడ్డి, జీడీసీసీ బ్యాంకు డైరెక్టర్ కోట హరిబాబు, ఎంపీటీసి దేవకుమార్, వైఎస్సార్ సీపీ నాయకులు నంబూరు బాబురావు, అళ్ల శ్రీనివాసరెడ్డి, చిల్కా సాంబయ్య, జెట్టి నాగరాజు, జెట్టి పున్నారావు, కాశిమాల పేరయ్య, మోహనరావు, అన్న పాములు, జక్రయ్య, రమేష్ పాల్గొన్నారు.

● క్రోసూరు మండలం గుడిపాడు సచివాలయం వద్ద వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు వెలది అప్పారావు ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా ఎంపీపీ పి.కోటయ్య, జెడ్పీటీసీ షేక్ జమీలాగఫూర్, సయ్యద్ అబ్దుల్‌రహీం, దేశిరెడ్డి సత్యనారాయణరెడ్డి, మర్రి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. గ్రామ పరిధిలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో రూపొందించిన డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ నాయకులు మీరయ్య, షేక్ ఖాజా, చెన్నయ్య, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు పాల్గొన్నారు.

● ముప్పాళ్ల మండలం చాగంటివారిపాలెం గ్రామంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం మంగళవారం జరిగింది. ముఖ్య అతిథిగా వైఎస్సార్ సీపీ నాయకులు, ప్రముఖ న్యాయవాది పక్కాల సూరిబాబు పాల్గొన్నారు. గ్రామ పరిధిలో అమలైన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలతో రూపొందించిన డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. అనంతరం డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రామంలోని లాయర్ మాధవి గృహంలో నాయకులు రాత్రి బస చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మారూరి పద్మ, మాజీ వైస్ ఎంపీపీ ఎమ్‌జేఎమ్ రామలింగారెడ్డి, సర్పంచ్ పీలా గాయత్రి, మండల సచివాలయ జేసీఎస్ కన్వీనర్ రెండెద్దుల వెంకటేశ్వరరెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ నక్కా శ్రీనివాసరావు, మార్కెట్‌యార్డు వైస్ ఛైర్మన్ కళ్ళం శివరామిరెడ్డి, ముప్పాళ్ళ సొసైటీ అధ్యక్షుడు అన్నపురెడ్డి సాయిరెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు వనమాల బ్రహ్మారెడ్డి, శిరిగిరి గోపాలరావు, పీలా లక్ష్మణ్, సచివాలయ కన్వీనర్ అన్నపురెడ్డి రమాదేవి, చక్కెర లక్ష్మీరెడ్డి, మధిర వెంకటేశ్వరరెడ్డి, బీసీ సెల్ మండల కన్వీనర్ గంజి శ్రీనివాసరావు, చావా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

● బెల్లంకొండ మండలంలోని చంద్రాజుపాలెంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ చన్నపరెడ్డి పద్మా వెంకటేశ్వరరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. గ్రామంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో రూపొందించిన డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. గ్రామ ప్రధాన కూడలిలో వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల సచివాలయ కన్వీనర్ గాదెమిల్లు వెంకటరెడ్డి, వైస్ ఎంపీపీ అహ్మద్ పాషా, గ్రామ సర్పంచ్ కొడవటి కరీముల్లా బాబూజీ, ఎంపీటీసీ మాదాసు రాంబాబు, సొసైటీ ప్రెసిడెంట్ భద్రయ్య, మర్రి ప్రసాదరెడ్డి, కొడవటి కోటేశ్వరరావు, తమ్మిశెట్టి శ్రీను, వేల్పుల కోటేశ్వరావు, కోవూరి చిన్నబ్బాయి పాల్గొన్నారు.

● నకరికల్లు మండలం చాగల్లు గ్రామంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ భవనం రాఘవరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే యర్రం వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు. ప్రజలకు బుక్‌లెట్లను పంపిణీ చేశారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల జేసీఎస్ కన్వీనర్ మేడం ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, సర్పంచ్ అలపర్తి కృష్ణకుమారి, టెలికం అడ్వయిజరీ కమిటీ సభ్యుడు అలపర్తి భాస్కరరావు, కాండ్రు భిక్షమయ్య పాల్గొన్నారు.

● రాజుపాలెం మండలం చౌటపాపాయపాలెంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ వేపూరి శ్రీనివాసరావు అధ్యక్షతన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా గుంటూరు మిర్చియార్డు ఛైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ పాల్గొన్నారు. గ్రామంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో రూపొందించిన డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ తేలుకుట్ల రాజేశ్వరిచంద్రమౌళి, మండల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ మర్రి సుబ్బారెడ్డి, జెడ్పీటీసీ దొంతిరెడ్డి సునీతశ్రీనివాసరెడ్డి గ్రామ సచివాలయాల మండల కన్వీనర్ పులిబండ్ల అశోక్, సర్పంచ్ వల్లాల నాగరాజు, న్యూబోధనం సర్పంచ్ పాశం శ్రీనివాసరెడ్డి, మాజీ సర్పంచ్ కడియం నరసింహారావు, జీడీసీఎంసీ డైరెక్టర్ పాలవాయి ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

● సత్తెనపల్లి 13వ సచివాలయంలో మంగళవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా వైఎస్సార్ సీపీ వైద్య విభాగం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ గజ్జల నాగభూషణ్ రెడ్డి పాల్గొన్నారు. 13, 14 వార్డుల్లో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో రూపొందించిన డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు చల్లంచర్ల సాంబశివరావుతో కలిసి వైఎస్సార్ సీపీ జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో 13, 14 వార్డుల కౌన్సిలర్లు బండి రాజ్యలక్ష్మి, గడ్డం శ్రీలత, మున్సిపల్ వైస్ ఛైర్మన్ రమావత్ కోటేశ్వరరావు నాయక్, వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడు అచ్యుత శివప్రసాద్, పట్టణ పార్టీ అధ్యక్షుడు షేక్ మౌలాలి, నాయకులు డాక్టర్ మక్కెన అచ్చయ్య, కొణతం స్వాతి, బండి మల్లికార్జునరెడ్డి, గడ్డం వెంకటేశ్వర్లు, సిరిగిరి వెంకట్రావు, షేక్ మహమ్మద్ గని తదితరులు పాల్గొన్నారు.

● పెదకూరపాడు సచివాలయం పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే నంబూరు శంకరరావు పాల్గొన్నారు. పెదకూరపాడులో అభివృద్ధి, సంక్షేమం నిమిత్తం రూ.85 కోట్లు ఖర్చుచేసినట్టు వెల్లడించారు. మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ ఇంటి ముందు కూడా రోడ్డు నిర్మించామని సగర్వంగా ప్రకటించారు. ముస్లిం కాలనీలో ఉన్న యాదబజారులో పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో క్రోసూరు మార్కెట్ యార్డు ఛైర్మన్ ఈదా సాంబిరెడ్డి, ఎంపీపీ బెల్లంకొండ మీరయ్య, వైస్ ఎంపీపీ షేక్‌బాషా, జిల్లా నాయకులు కంకణాల శివాజీ, యోహాను, భయంకర్ సుభాని, ఆదం షఫీ, ఎంపీటీసీ షేక్ బాజీ, నిర్మల పాల్గొన్నారు.



గుడిపాడు గ్రామంలో అమలు చేసిన అభివృద్ధి పనుల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించిన దృశ్యం



చాగంటివారిపాలెంలో డిస్‌ప్లేబోర్డును ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



చంద్రాజుపాలెంలో మాట్లాడుతున్న ఎంపీపీ పద్మా వెంకటేశ్వర్‌రెడ్డి



చౌటపాపాయపాలెంలో డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న మిర్చియార్డు ఛైర్మన్, నాయకులు



సత్తెనపల్లి 13వ సచివాలయంలో సంక్షేమ బోర్డు ఆవిష్కరిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

జగనన్న ప్రగతిపథం పోస్టర్ల ఆవిష్కరణ



క్రోసూరు: ఈనెల 18న విజయవాడలో ఐటీ వింగ్ ఆధ్వర్యంలో జరగబోయే భారీ ర్యాలీని జయప్రదం చేయాలని కోరుతూ రూపొందించిన జగనన్న ప్రగతి పథం పోస్టర్లను ఎమ్మెల్యే నంబూరు శంకరరావు ఆవిష్కరించారు. మంగళవారం క్రోసూరు వైఎస్సార్ సీపీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పాలనలో జరగని, నేటి పాలనలో జరిగిన రాష్ట్ర ప్రగతిని వివరించేందుకు చేపట్టిన జగనన్న ప్రగతి పథం ర్యాలీకి సోషల్ మీడియా కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.

వైఎస్సార్ సీపీలోకి ఓర్వకల్లు ఎస్సీ కాలనీ వాసులు



అచ్చంపేట: మండలంలోని ఓర్వకల్లు ఎస్సీ కాలనీ వాసులంతా వైఎస్సార్ సీపీలో చేరుతున్నారు. ఇప్పటికే టీడీపీ నుంచి పలు కుటుంబాలు వైఎస్సార్ సీపీలో చేరిన విషయం తెలిసిందే. తాజాగా మరో 11 కుటుంబాలు సోమవారం సాయంత్రం గుంటూరులోని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు కార్యాలయంలో వైఎస్సార్ సీపీలో చేరాయి. వారందరికీ ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి ఆహ్వానం పలికారు. వైఎస్సార్ సీపీలో చేరిన వారిలో కోట పిచ్చమ్మ, రాములమ్మ, బుజ్జి సంతోషం, సులోమాన్, మరియమ్మ, చిలకా అంజయ్య, బందర్ లక్ష్మి, కోట చిన గంగయ్య, చిన్న గంగయ్య, కోట జోసెఫ్, కోట శానమ్మ తదితరులతోపాటు 30 మంది ఉన్నారు.

రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయురాలికి సన్మానం



నకరికల్లు: ఉపాధ్యాయురాలు మహ్మద్ రిజ్వానా కృషికి తగిన గుర్తింపు లభించిందని మండల విద్యాశాఖాధికారి కె.పి.బాబురెడ్డి పేర్కొన్నారు. స్థానిక ఎంపీపీ మెయిన్ పాఠశాలలో సెకండరీ గ్రేడ్ ఉర్దూ ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న మహ్మద్ రిజ్వానా రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయినిగా ఎంపికైన సందర్భంగా మంగళవారం పాఠశాలలో ఆమెను సన్మానించారు. కార్యక్రమంలో ఎంఈఓ–2 ఎన్.ప్రసాద్, ప్రధానోపాధ్యాయుడు మేదరమెట్ల స్వామి పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

రాజుపాలెం: కొత్తపాలెం రేషన్ షాపు నుంచి లారీలో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని విజిలెన్స్ అధికారులు మంగళవారం వలపన్ని పట్టుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు రాష్ట్ర విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ జనరల్ ఆదేశాల మేరకు గుంటూరు రీజినల్ విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్పీ కె.ఈశ్వరరావు పర్యవేక్షణలో విజిలెన్స్ అధికారులు గణపవరం కొత్తూరు క్రాస్ రోడ్డువద్ద లారీని పట్టుకున్నారు. లారీలో సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ ముద్రలు కలిగిన 85 బస్తాలు (42.30 క్వింటాళ్లు) రేషన్ బియ్యం లభించాయి. లారీ డ్రైవర్, ఓనర్ షేక్ జానీభాషాను విచారించగా నకరికల్లు మండలం గుళ్లపల్లికి చెందిన గాడిబోయిన రాజు చెప్పినట్టు బియ్యాన్ని తరలిస్తున్నట్టు వెల్లడించాడు. గాడిబోయిన రాజుపైన, లారీ డ్రైవర్‌పైన, కొత్తపాలెం రేషన్ దుకాణందారుడు వెంకటరాముపై 6ఏ కేసుతోపాటు క్రిమినల్ కేసు నమోదు చేసినట్లు సివిల్ సప్లయిస్ డెప్యూటీ తహసీల్దారు అరుణాదేవి తెలిపారు.

సీఎం జగన్ పాలనలో సహకార వ్యవస్థ బలోపేతం

ఎమ్మెల్యే నంబూరు శంకరరావు



సహకార జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

అచ్చంపేట: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో సహకార వ్యవస్థ బలోపేతమైందని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు చెప్పారు. 78వ అఖిల భారత సహకార వారోత్సవాలలో భాగంగా స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో మంగళవారం ఎమ్మెల్యే సహకార జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం జగన్ హయాంలో సహకార సంఘాలు అభివృద్ధి బాట పట్టాయన్నారు. అనంతరం సంఘ సిబ్బందికి రూ.90,850ను బోనస్‌గా పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు రామిశెట్టి రంగయ్య, మార్కెట్‌యార్డు ఛైర్మన్ ఈదా సాంబిరెడ్డి, మండల పార్టీ కన్వీనర్ చిల్కా చంద్రయ్య, ఎంపీపీ భూక్యా రజనీకృష్ణానాయక్, మార్కెట్‌యార్డు మాజీ ఛైర్మన్ సీహెచ్ ఎస్సార్కే సాయిరెడ్డి, సబ్‌డివిజనల్ కో ఆపరేటివ్ ఆఫీసర్ టి.రజిని, సీనియర్ ఇన్‌స్పెక్టర్ ఎంపీ వెంకటనర్సయ్య, జీడీసీసీ క్రోసూరు బ్రాంచి మేనేజర్ శైలజ, సూపర్‌వైజర్ చంద్రశేఖర్, సంఘ సీఈవో సత్యనారాయణ, అచ్చంపేట సర్పంచ్ కంబాల వీరబాబు, జిల్లా పార్టీ కార్యదర్శి సుంకర శ్రీనివాసరెడ్డి, మాజీ సర్పంచ్ టీవీఎస్ మల్లికార్జునరావు, సంఘ మాజీ ఛైర్మన్ ఆర్ చిన్నయల్లమందయ్య, మార్కెట్‌యార్డు డైరెక్టర్ ఆకుల కోటేశ్వరరావు, మాజీ డైరెక్టర్ అంబటి నారాయణ, సంఘ డైరెక్టర్ తుమ్మా మర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం



రాజుపాలెం శాఖా గ్రంథాలయంలో ప్రారంభోత్సవం

క్రోసూరు/బెల్లంకొండ/పెదకూరపాడు/నకరికల్లు/రాజుపాలెం: క్రోసూరు గ్రంథాలయంలో మంగళవారం గ్రంథాలయ వారోత్సవాలను గ్రంథాలయ అధికారి వై.వీరాంజమ్మ ఆధ్వర్యంలో ప్రారంభించారు. తొలి రోజు బాలల దినోత్సవాన్ని నిర్వహించారు. చాచా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమానికి బండారు మైసూరుబాబు అధ్యక్షత వహించగా, గౌరవ అధ్యక్షులుగా మన్నెం సాంబశివరావు వ్యవహరించారు. అనంతరం విద్యార్థులకు పద్యాల పోటీలు నిర్వహించారు.

● బెల్లంకొండ శాఖా గ్రంథాలయంలో వారోత్సవాలను మండల విద్యాశాఖాధికారి బాల సుందరరావు ప్రారంభించారు. కార్యక్రమంలో మండల గ్రంథాలయాధికారి షేక్ మహ్మద్ అలీ, పాల్గొన్నారు.

● పెదకూరపాడు డాక్టర్ వైఎస్సార్ శాఖ గ్రంథాలయంలో సర్పంచ్ గుడిపూడి రాజు వారోత్సవాలను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీహెచ్‌డబ్ల్యూ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నిర్మల, రహంతుల్లా, గ్రంథాలయ శాఖ అధికారి కె.వాణి తదితరులు పాల్గొన్నారు.

● నకరికల్లు శాఖా గ్రంథాలయంలో మంగళవారం వారోత్సవాలు ప్రారంభించారు. గ్రంథాలయాధికారి కేసరి రమణారెడ్డి, ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయుడు టి.నగేష్ పాల్గొన్నారు.

● రాజుపాలెం శాఖ గ్రంథాలయంలో వారోత్సవాలను మండల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ మర్రి సుబ్బారెడ్డి, ఎంఈవో మల్లికార్జునశర్మ ప్రారంభించారు. నెహ్రూ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ వేపూరి శ్రీనివాసరావు, జీడీసీఎంసీ ఛైర్మన్ పాలవాయి ఆదినారాయణ, ఎంపీడీవో టి.శ్రీనివాసరావు, తహసీల్దారు నళిని శాఖా గ్రంథాలయ అధికారి కేఎస్ఎస్ ప్రసాద్, నవోదయ పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మిరప సస్యరక్షణపై అవగాహన

క్రోసూరు: అందుకూరు, బాలెమర్రు గ్రామాల్లో క్షేత్రస్థాయిలో మిరప పంటలకు ఆశించిన తెగుళ్ల నివారణపై ఉద్యానశాఖ అధికారి సీహెచ్ జనని మంగళవారం రైతులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం మిరప పంటలను బొబ్బర తెగులు ఆశించిందని పేర్కొన్నారు. ఈ వైరస్ తెల్లదోమ ద్వారా వ్యాప్తి చెందుతుందని, లేత ఆకులు పైకి ముడుచుకుని పడవ ఆకారంలో మారుతాయని పేర్కొన్నారు. సమగ్ర యాజమాన్య పద్ధతుల ద్వారా నివారించవచ్చన్నారు. కార్యక్రమంలో రైతులు, గ్రామ వ్యవసాయాధికారి సీహెచ్ లక్ష్మి పాల్గొన్నారు.

విద్యార్థి దశ నుంచే బాధ్యత నేర్వాలి

వాడవాడలా బాలల దినోత్సవం



క్రోసూరులోని ఏపీ మోడల్‌స్కూల్లో బహుమతుల ప్రదానం



త్యాళ్లూరు పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న విద్యార్థులు

సత్తెనపల్లి/అచ్చంపేట/క్రోసూరు/అమరావతి/బెల్లంకొండ/పెదకూరపాడు/నకరికల్లు/: విద్యార్థి దశ నుంచే పిల్లలకు సమాజం పట్ల బాధ్యతను నేర్పాలని కార్డ్స్ సంస్థ డెప్యూటీ డైరెక్టర్ తాళ్లూరి అమర్నాథ్ పేర్కొన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా ధూళిపాళ్ల భాగ్యనగర్ కాలనీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. కార్యక్రమానికి కార్డ్స్ సంస్థ ఏరియా డెప్యూటీ డైరెక్టర్ జి.సుబ్బారావు అధ్యక్షత వహించారు. ప్రధానోపాధ్యాయుడు కొరప్రాటి రవి శంకర్ విద్యార్థులకు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు.

● సత్తెనపల్లి మండలం అబ్బూరు గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్‌లో బాలల దినోత్సవం మంగళవారం దళిత బహుజన రిసోర్స్ సెంటర్ జిల్లా కో–ఆర్డినేటర్ మేడే వెంకట రమణ అధ్యక్షతన నిర్వహించారు.

● అచ్చంపేట మండలం తాళ్లచెరువు ఎస్టీ కాలనీలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం బాలల దినోత్సవం నిర్వహించారు. నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం దొండేటి ఉషారాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. విద్యార్థి దొండేటి ఆర్యాన్‌గుణరెడ్డి పుట్టిన రోజు సందర్భంగా అతని తల్లిదండ్రులు పాఠశాల విద్యార్థులకు స్వీట్స్, జామెంట్రీబాక్సులు, స్కెచ్‌పెన్నులు, పెన్సిల్స్, షాప్‌నర్స్ పంపిణీ చేశారు. అంగన్‌వాడీ విద్యార్థులకు గుడ్లు తినేందుకు గిన్నెలు, స్కేల్సు, పెన్సిల్స్ ఇచ్చారు.

● క్రోసూరు ఏపీ మోడల్‌స్కూల్, ఎస్టీకాలనీ ఎంపీపీ పాఠశాలల్లో బాలల దినోత్సవం నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ మేరీ సుజన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ఎంపీపీ పి.కోటయ్య, షేక్ జమీలాగఫూర్, పాఠశాల విద్యాకమిటీ ఛైర్మన్ ఆర్.హనుమంతరావు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేశారు. విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థులు తయారు చేసిన క్రాఫ్ట్ మోడళ్లను ప్రదర్శించారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహూతులను అలరించాయి.

● శ్యాం మిత్రమండలి గౌరవ అధ్యక్షుడు శిఖాశ్యాంసన్ ఆధ్వర్యంలో క్రోసూరు ఎస్టీ కాలనీ ఎంపీపీ పాఠశాలలో బాలల దినోత్సవం నిర్వహించారు. దేశభక్తి పాటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.

● అమరావతి సరస్వతీ శిశుమందిర్ పాఠశాలలో మంగళవారం బాలల దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులకు విద్యా, క్రీడా పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సాహిత్య పరిశోధకులు ధాన్యకటక బుద్ధవిహార ట్రస్టు ఛైర్మన్ శ్రీ వావిలాల సుబ్బారావు పాల్గొన్నారు.

● బెల్లంకొండ మండలంలోని అన్ని గ్రామాల పాఠశాలలలో మంగళవారం బాలల దినోత్సవం నిర్వహించారు. పలు కార్యక్రమాల్లో ఎంఈఓ రాజకుమారి పాల్గొన్నారు. వెంకటాయపాలెం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో బాలల దినోత్సవం నిర్వహించారు. హెచ్‌ఎం బలరాం నాయక్ విద్యార్థులకు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు.

● పెదకూరపాడు 75 త్యాళ్లూరు జెడ్పీ పాఠశాలలో పలు రంగాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు సర్టిఫికెట్లు, అవార్డులు అందజేశారు. చిన్నారులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు.

● పెదకూరపాడు జెడ్పీ పాఠశాలలో జరిగిన బాలల దినోత్సవంలో అభ్యుదయ రచయితల సంఘం జాతీయ అధ్యక్షుడు పెనుగొండ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. విద్యార్థులకు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో అభ్యుదయ రచయితల సంఘం రాష్ట్ర కార్యదర్శి కొమ్మాలపాటి శరత్‌చంద్ర జ్యోతిశ్రీ, మండల విద్యా శాఖ అధికారి సత్యనారాయణ, ప్రధానోపాధ్యాయుడు రమణారావు, సిస్టర్‌జ్యోతి పాల్గొన్నారు.

● నకరికల్లు ఎంపీపీ మెయిన్ పాఠశాల, శాఖ గ్రంథాలయంలో బాలల దినోత్సవం నిర్వహించారు. మండల విద్యాశాఖాధికారి కె.పి.బాబురెడ్డి, ఎంఈఓ–2 ఎన్.ప్రసాద్, గ్రంథాలయాధికారి కేసరి నర్సింహారెడ్డి, హెచ్‌ఎం ఎం.స్వామి, మండల కో–ఆర్డినేటర్ బత్తిన మల్లికార్జునరావు పాల్గొన్నారు.

కార్తికం.. కమనీయం



శివలింగాకారంలో పూలు, ప్రమిదలు

సత్తెనపల్లి/ముప్పాళ్ల: హిందువులకు అత్యంత ప్రీతికరమైన కార్తిక మాసం మంగళవారం ప్రారంభం కావడంతో సత్తెనపల్లి పట్టణం, ముప్పాళ్ల మండలంలోని శైవ క్షేత్రాలు భక్తజనంతో పోటెత్తాయి. అంతటా ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. పట్టణంలోని అచ్చంపేట రోడ్డులోని శ్రీ దుర్గా అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయం, అమ్మిశెట్టి వారి వీధిలోని త్రికోటేశ్వర స్వామి దేవాలయం, గుంటూరు రోడ్డుని శ్రీ సనారి వీరబ్రహ్మేంద్ర ఆశ్రమంతో పాటు వడ్డవల్లి శ్రీ రామాలయం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం, రైల్వే స్టేషన్ రోడ్ లోని శ్రీశ్రీశ్రీ అలివేలు మంగా పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయంలో మంగళవారం తెల్లవారుజాము నుంచే మహిళలు ప్రత్యేక పూజలకు పోటెత్తారు. ఆలయాల్లో ధ్వజస్తంభాలకు పూజలు చేసి కార్తిక దీపాలు వెలిగించారు.